ప్రభువైన సర్వశక్తి గల దేవుడు ప్రభువైన యేసు క్రీస్తు అను తన "నామమును" తన ప్రత్యక్షతను మీకు తెలుపును గాక. యోహాను 17:3 "అద్వితీయ సత్య దేవుడనైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగటయే నిత్య జీవము."

యేసు మత్తయి 24:24. మీరనుకొనని గడియలో మనుష్య కుమారుడు వచ్చును గనుకనే మీరునూ సిద్ధముగా ఉండండి. దేవుని వాక్య ప్రకారము క్రైస్తవ బాప్తిస్మము పొందనట్లయిన మరియు మీకు ప్రభువైన యేసు యొక్క రెండవ రాకడకు సిద్ధముగా వుండాలని వాంఛ కలిగిన యెడల, ప్రభువు నందు వేచి యుండి, ప్రభువైన యేసు క్రీస్తు నామములో అపొ. కా 2:38.ప్రకారము బాప్తిస్మము పొందుము.




**S.DANIEL SAMPATH KUMAR**

*No. 147, Thirunilai colony ,*
*vichoor post , chennai - 600 103*
*E-Mail : sdanielsampathkumar@gmail.com*
*Website : danielendtimebooksministry.org*
*Phone No : 99419 74213 , 96001 71260*

# *The Spoken Word*

*by*

*WILLIAM MARRION BRANHAM*

## అలాగైతే మీరు దేనిని బట్టి బాప్తిస్మము పొందితిరి?

**(అపొ. కా. 19:3)**

**(UNTO WHAT THEN WERE YE BAPTIZED?)**

1. బాప్తిస్మికుడైన యోహాను, ప్రభువైన యేసు క్రీస్తు మొదటి రాకడను తెలుపుటకు వచ్చినప్పటి నుండి, బాప్తిస్మము క్రైస్తవ సంఘములో ఒక భాగమైనది. యోహాను మారుమనస్సు నిమిత్తము యోర్దాను నదిలో బాప్తిస్మమిచ్చు చుండెను. (మత్తయి : 3) మరియు ఆయన సందేశము యేసు క్రీస్తును ప్రభువుగా అంగీకరించుటకు ప్రజల హృదయములను సిద్ధపరచునదై యుండెను. (యెషయ 40:3) యేసు యోహానుచే బాప్తిస్మము పొందెను. (మత్తయి 3:13–15) ఆయనన మనకు ఉదాహరణముగా నున్నాడు.

2. అనేకులు యేసు క్రీస్తును తమ రక్షకునిగాను, ప్రభువుగాను అంగీకరించి, వారి సంఘములలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను గుర్తింపు మాటల ద్వారా బాప్తిస్మము పొందు చున్నారు. ఇది మత్తయి 28:19 లో "మీరు వెళ్లి, సమస్త జనలును శిష్యులనుగా చేయుడి; తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామము లోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు" అను దేవుని వాక్య అధికారముతో బాప్తిస్మమిచ్చు చున్నారు.

3. వీరైతే దేవుని ప్రతి వాక్యమును సత్యమని గుర్తించుచునే అపొ.కా 2:38 "మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు

నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందుదురు'' అను వాక్యమును నిరాకరించడమో ప్రక్కకు త్రోసిపుచ్చడమో చేయు చున్నారు. ఎందుకనగా వారి సంఘ ఉపదేశము అపొ.కా 2:38 యొక్క ప్రత్యక్షతను పొందకున్నది. పేతురు యొక్క మాటలను ప్రభువునకు తరువాయిగా భావించు చున్నారు.

4. మత్తయి 4:14 లో యేసు ఈ విధముగా చెప్పుచున్నాడు – ''మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని, దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలననూ జీవించును'' అందువలన అపొ.కా 2:38 లో పేతురు ద్వారా పలుకబడిన మాటలు మత్తయి 28:19 లో యేసు చెప్పిన దానికి వ్యతిరేకమా? అను ప్రశ్న కలుగు చున్నది.

5. దేవుని వాక్యము దానికై అదియే వ్యతిరేకము కానేరదు. మానవుల ఆలోచన ప్రకారము ఈ రెండునూ వ్యతిరేకముగా పలుకబడినట్లు కనబడినప్పటికిని అది ఆ విధముగా కానేరదు.

6. దయతో ఈ ఆలోచనలను గమనించుడి. దేవుని వాక్యము సత్యమై యున్నందు వలన ఖచ్చితమైన జవాబు ఉండవలసి యున్నది. (యోహాను 17:17) ప్రభువైన యేసు క్రీస్తును నీవు తెలిసికొనుటకు ఆయన ద్వారా యెరుగబడుటకు ఈ సత్యము నీ వ్యక్తిగత ప్రత్యక్షతగా నున్నది. తన సంఘమునకు ఆయన రాకడ అతి సమీపముగా నున్నది.

7. పరిశుద్ధాత్మ ద్వారా కలిగిన దేవుని వాక్య ప్రత్యక్షమును సంఘ శాఖల వేదాంతము వలన మార్చబడినందున నమ్మకమైన ప్రజలను తప్పుగా నడిపించ బడుటకును మరియు అపార్థము చేసికొనుటకు కారణముగా నున్నది.

8. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్క ''పేరు'' ఏమై యున్నది. ఈ ప్రతిని (Tract) చదువుచున్న అనేకులు ఇప్పటికే సంస్థాగతమైన సంఘములో చిలకరింపుల ద్వారాను, మత్తయి 28:19 ప్రకారము



తండ్రిని ఎరిగి యుందురు. తండ్రిని తెలిసికొనుట మాత్రము కాదు గాని, తండ్రిని చూచి యున్నారనెను. ఆత్మయైన దేవుడు ఆ కుమారుని రక్తమాంస శరీరముగా వచ్చెననునది, దేవుని ప్రత్యక్షతయై యున్నది. దీనిపై క్రీస్తు సంఘము కట్టబడినది. క్రొత్తగా జన్మించిన ప్రతి ఒక్క కుమారుడు, కుమార్తె ఆయన రాకడలో ఆయనతో ఉడుటకు ఈ ప్రత్యక్షతను ఖచ్చితముగా కలిగి యుండవలెను.

25. ఆదరణ కర్తను గురించి యేసు మాట్లాడినప్పుడు ఇదే సత్యము యోహాను 14:16-20 లో నిర్ధారణ చేయబడు చున్నది. మనలను విమోచించుటకు కల్వరి ద్వారా వెళ్లిన ఆ రక్తమాంసముల కుమారుని శరీరము తరువాత విశ్వాసులకును మరియు వారి యందుటడుటకును, అది దేవుని ప్రత్యక్షతయై యున్నది. ఆదరణ కర్త ఆ సమయమున వచ్చి యుండలేదు, అయితే ''ఆయనను ఎరిగియున్నారని'' యేసు చెప్పెను. ఎందుకనగా, యేసే ఆ పరిశుద్ధాత్మయై యున్నాడు. ఆ ఆదరణ కర్త రక్తమాంసములలో ప్రత్యక్షమాయెను. కల్వరి తరువాత ఆయన వారి యొద్దకును, వారి యందుండుటకును ఆయన వచ్చును.

26. ఈ ప్రతి (Tract) లేఖనములలో తెలుపబడినమ ప్రకారము తన ''నామమును'' ''ప్రభువైన యేసు క్రీస్తు'' ప్రత్యక్షతను పూర్తిగా కలిగి యున్నదను ఉద్దేశ్యము కాదు. కాని త్రిత్వ సిద్ధాంతము లేకు గుర్తింపు మాటలలో బాప్తిస్మము అను పొరపాటు నుండి మీ యొక్క శ్రద్ధను మేల్కొలుపునదై యున్నది. కావున మీరు దేవుని వాక్యమును వెదకి కార్యమలు ఏ విధముగా వున్నవో చూచుటయై యున్నది. (అపొ.కా. 17:11)

27. ప్రభువైన యేసు క్రీస్తు తన సంఘము కొరకు వచ్చుటకు ముందు ఆయన తన ప్రవక్తను ఏలియా ఆత్మతోను, శక్తితోను, మరలా జన్మించిన దేవుని బిడ్డలను వాక్యము వైపునకు త్రిప్పుటకు, మన మధ్యకు పంపునను దేవుని వాగ్దానము, ఆయన వాక్యములో నున్నది.

ఈ చిన్న ప్రతిలో ఉన్న సత్యమును మరియు దేవుని వాక్య అనేక సత్యములను, విలియం బ్రెన్‌హామ్ సేవ ద్వారా ఆ ప్రభువు స్థిరపరచి యున్నాడు. (మలాకీ 4:5-6)

పాపమును దాటుటకు అవసరమైనందున ఆమె పరిశుద్ధాత్మ వలన ఆవరించబడినది. (లూక 1:35) కుమారుడైన యేసు ఇద్దరు తండ్రులను కలిగి యున్నాడా?

21. త్రిత్వ, ఏకత్వ సిద్ధాంతములు రెండునూ తప్పిదములుగా ఉన్నవి. దేవుని వాక్యము ప్రభువైన యేసు క్రీస్తు ప్రత్యక్షతను తెలుపునదై యున్నది. అందు వలన ప్రతి ఒక్క క్రైస్తవుడు ''యేసు'' దేవుని కుమారుడని ఒప్పుకొనవలసి యున్నది. (యోహాను 4:15)

22.. కుమారుడైన ''యేసు'' ఆత్మ స్వరూపియైన దేవుడు నివసించు, లేక బయలుపడు. రక్త మాంసముల శరీరము లేక గుడారముగా ఉన్నాడు. ఇది కుమారుడైన యేసును త్రిత్వ వ్యక్తులలో రెండవ వానిగా చేయుట కాదు. అది దేవుని ''ఒక ప్రత్యక్షతయై యున్నది. (యోహాను 1:1-14) రక్తమాంస శరీరము మన బలి యాగముగా ఉన్నది. ఈ రక్తము ద్వారా మనమాయన సన్నిధికి ధైర్యముగా రాగలుగు చున్నాము. (హెబ్రి 10:9) ఆయనను తెలిసికొనగలుగు చున్నాము. ఆయన యందున్నాము. I యోహాను 5:20 మనము సత్యవంతుడైన వానిని ఎరుగ వలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించి యున్నాడని యెరుగుదుము. మనము ఆయనను ఎరుగుదుము. అది నిజము. మనము ఆయన యందునూ, ఆయన కుమారుని యందును ఉన్నామని యెరుగుదుము. అది నిజము. ఆయనే నిజమైన దేవుడును నిత్య జీవమై యున్నాడు.''

23. దేవుడు శరీరధారియై మన మధ్య నివసించెనని బైబిలు స్పష్టముగా తెలుపు చున్నది. యోహాను 14:7. ''కుమారుడైన యేసు తన శిష్యులతో మాట్లాడుచూ – మీరు నన్ను ఎరిగి యుంటే నా తండ్రిని ఎరిగి యుందురు; ఇప్పటి నుండి మీరాయనను ఎరుగుదురు. ఆయనను చూచి యున్నారని చెప్పెను.''

24. వారు యేసును ఎరిగి యుంటే! వారాయనను ఎరిగి యున్నారా? నిజమే, వారాయనను ఎరిగి యున్నారు. వారు యేసును ఒక మనిషిగా మాత్రము తెలిసికొని యున్నారు. ఒక ఆత్మ రక్త మాంసముల యందు బయలుపడినదను దేవుని ప్రత్యక్షత వారికి లేదు. యేసు చెప్పినట్లు – మీరు నన్ను ఎరిగి యుంటే, నా



నీటిలో ముంచుట ద్వారాను బాప్తిస్మము పొంది యుండవచ్చు. అయినప్పటికిని వారికి ఆ నామము తెలియదు. ఇతరులు నీటి బాప్తిస్మమును గుర్తించుతారు. మనము బాప్తిస్మము పొందుటకు ముందు ఆ నామమును తెలిసికొన వలసి యున్నది.

9. తండ్రి అనునది పేరు గాదు. కుమారుడు అనునది పేరు గాదు. పరిశుద్ధాత్మ అనునది పేరు గాదు.

10. బాంకు నందు ''చెక్'' (cheque) లో తండ్రి, లేక కుమారుడు లేక తాతయ్య అని సంతకము చేయగలమా? అటువంటి చెక్కునకు ఎలాంటి విలువ ఉండదని మనకు తెలుసు. అలాగైతే ఎందుకొరకు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను గుర్తింపు మాటలతో బాప్తిస్మము ఇచ్చుచున్నారు?

11. యేసు ఈ విధముగా బాప్తిస్మము తీసికొనమనెను. అది నాకు చాలును అని మీరు చెప్ప వచ్చును. అది యేసు ఆజ్ఞ అయి వున్నది. అది ముమ్మాటికి నిజము. మత్తయి 28:20 లో. నిశ్చయముగా ఈ ఆజ్ఞలు నేర్పబడి జాగ్రత్తగా గైకొనిన ఆయన మనతో ఎల్లపుడు ఉండునని సెలవిచ్చెను.

12. (అపొస్తలుడైన) పౌలు దమస్కు మార్గమున కలిసిన అగ్ని స్తంభమునూ, పేతురునూ, తక్కిన 119 గురు స్త్రీ, పురుషులును మేడ గదిలో ఉన్నప్పుడు పెంతెకోస్తు దినమున వారిని నింపిన పరిశుద్ధాత్మ ''యేసే'' గదా? (అపొ.కా. 2:1-4) యేసు, యోహాను 14:16-18, ఈలాగు సెలవిచ్చెను. ''నేను తండ్రిని వేడుకొందును. మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను, అనగా సత్య స్వరూపి అగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగుదు, గనుక ఆయనను పొందనేరదు. ఆయన మీతో గూడ నివసించును. మీలో ఉండును. మిమ్ములను అనాథలుగా విడువను. మీ యొద్దకు వత్తును.'' ఆయనే మన ప్రభువైన యేసు క్రీస్తు. సిలువ వేయబడి మరణించి పునరుత్థానమైన వాడు. ఆయనే, పేతురు ద్వారా అపొ.కా 2:14-36. మాట్లాడి, తనను చంపిన వారు పశ్చాత్తాప పడి ఏడ్చునంతగా చేసెను. అందుకు వారు – సహోదరులారా మేమేమి చేతుము? అని అపొ.కా 2:37. వచనము చెప్పు

చున్నారు. తరువాతి వచనములో ప్రభువైన యేసు ఇంకనూ పేతరు ద్వారా మాట్లాడుచూ "మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని చెప్పెను.

13. యేసు మత్తయి 28:19. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు "నామములో" బాప్తిస్మము పొందుడని చెప్పినప్పుడు, తన నామమును గురించియు, తన ప్రత్యక్షతను గురించియు, అచ్చట మాట్లాడు చున్నాడు. మరలా జన్మించి పరిశుద్ధ ఆత్మతో నింపబడిన దేవుని బిడ్డ తన పరలోకపు తండ్రి నామమును యెరిగి యున్నాడు. యేసు తన తండ్రి నామమును ప్రత్యక్ష పరచెను. (యోహాను 17:6) అతడు ఆ నామములోనే నీటి బాప్తిస్మము పొందును.

14. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధత్మ యొక్క నామము "ప్రభువైన యేసు క్రీస్తు" గా నున్నది. మరియు క్రైస్తవ విశ్వాసి ప్రభువైన యేసు క్రీస్తు నామములో మాత్రమే బాప్తిస్మము పొందవలసిన వాడై యున్నాడు. చిలకరింపు వల్ల కాదు గాని, నీటి ముంచబడి యేసు బాప్తిస్మము పొందినట్లు ప్రత్యక్షతను పొంది పరిశుద్ధాత్మతో నింపబడిన ప్రతి వారు, బాప్తిస్మము పొందుదురు.

15. మీరు గుర్తింపు మాటలపై బాప్తిస్మము పొందినట్లయిన మరలా ప్రభువైన యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొంద వలసిన వారుగా ఉన్నారు. ప్రతి ఒక్క క్రైస్తవుడు అపొ.కా 2:38 ప్రకారము బాప్తిస్మము పొందవలసి యున్నది. అది పరిశుద్ధాత్మ అను వరమును పొందుటకు గాను దేవుడు ఏర్పాటు చేసిన మార్గముగా ఉన్నది. కొలస్సి 3:17 మాట చేత గాని, క్రియ చేతగాని, మీరేమి చేసిననూ, ప్రభువైన యేసు ద్వారా, తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచూ సమస్తమునూ, ఆయన పేరట చేయుడని చెప్పబడు చున్నది. నిశ్చయముగా ఒప్పుదల, క్రియ అను మాటే బాప్తిస్మమై యున్నది.

16. దేవుని వాక్యమందు దేవుడు త్రిత్వ వ్యక్తులుగా ఉన్నారనుటకు వాక్యాధారమేమియూ లేదు. త్రిత్వ బోధ వాక్యమునకు వ్యతిరేకమును, తప్పిదమై



యున్నది. యోహాను 4:24 "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించ వలెను." మార్కు 12:29 లో "ఓ ఇశ్రాయేలూ, వినుము. మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. మరియూ ఎఫెసి 28:19. "ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నవాడు."

17. త్రిత్వ బోధ మరియు గుర్తింపు మాటలైన తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అని చెప్పుచూ పొందు బాప్తిస్మము, మొదటి సంస్థాగతమైన సంఘము మరియు సంస్థలుగా మారిన సంఘముల పునాదియై సంఘ సిద్ధాంతముగా క్రీ. శ. 325 సం॥ నైసియా సమాఖ్యలో దీనిని వారు అంగీకరించుటకు వ్రాత రూపకమై, వారి గ్రంథాలయములలో ఉంచబడినవి.

18. యేసు క్రీస్తు ప్రత్యక్షత అను బండపై కట్టబడినదే, క్రీస్తు శరీరమైన సంఘము (మత్తయి 16:16-18.) అయినప్పటికిని మనుష్యుల ఆలోచనల వలన త్రిత్వ వ్యక్తుల బోధ గుర్తింపు మాటల బాప్తిస్మము ప్రభువైన యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షతకు మారుగా, ఈనాటి వలె సంస్థాగతమైన విధానము ప్రారంభమైనది.

19. దేవుడు ఆత్మయై యున్నాడు. (యోహాను 14:24) అయితే మూడు విధములుగా లేక మూడు కార్యాలయములలో ఉన్న తన్ను బయలుపరచుకొను చున్నాడు. సమస్తమునూ సృష్టించిన తండ్రి గానూ, రక్తమాంసముల శరీరమందు కుమారుడుగను తన్ను తాను బయలపరచుకొనుచున్నాడు. మరియు పరిశుద్ధాత్మగా తన్ను గూర్చిన బయలుపాటును నీకు తెలుపుటకు, వాక్య రూపములో ఇప్పుడు చదువబడుచున్న రీతిగా తన్ను బయలుపరచుకొనుచున్నాడు.

20. నశించిన వారిని తనతో సమాధానపరచుకొని రక్షించుటకు తన కుమారుని రక్తమాంసముల శరీరమందు వచ్చిన దేవుడు ఆత్మయై యున్నాడు. (హెబ్రి 10:5) కన్యకు జన్మించిన కుమారుని రక్తమాంసముల శరీరము ఏదేనులోని ఆది